లగచర్ల రైతులను విడుదల చేయాలి

ధర్మారం,డిసెంబర్ 17: లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డి డిమాండ్ చేశారు. రైతులను విడుదల చేయకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి రావాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాల చేసి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు రాచూరి శ్రీధర్, మేడారం పీఏ సీఎస్ చైర్మన్ ముత్యా ల బలరాం రెడ్డి, వయసు చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, నాయకులు పూస్కూరు జితేందర్ రావు, కోమ టిరెడ్డి బుచ్చిరెడ్డి, మిట్ట తిరుపతి, ఎండీ రఫీ, పాకాల రాజయ్య, ఎగ్గెల స్వామి, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, దేవి నళినీకాంత్ దేవి, వంశీకృష్ణ, దాడి సదయ్య, జన గామ అంజయ్య పాల్గొన్నారు.

మంథని : వినతి పత్రాన్ని చూపుతున్న పుట్ట మధూకర్

ధర్మారం : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

లింక్ డాక్యుమెంట్ పోయినది

★ కోమటిరెడ్డి@ వెనుగంటి శ్రీలత W/o. అనిల్‌కుమార్ వెనుగంటి 45 సం|| ధర్మారం మండలంలోని ధర్మారం గ్రామంలోని 6-7 ఇంటికి చెందిన గిఫ్ట్‌డీడ్ డాక్యుమెంట్ నెంబర్|| 2783/2012 పాత ఇంటి నుండి కొత్త ఇంటికి సామాన్ షిఫ్ట్ చేయగా లింక్ డాక్యుమెంట్ పోయినది. కావున దొరికినవారు క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు: ప్లాట్‌నెం||1409, పుప్పాలగూడ, కాచగూడ మండలం, జిల్లా రంగారెడ్డి. లింగారెడ్డి-9100892805, తిరుపతి-8309660376
NTK-335040

CHANGE OF NAME

★ Mule Muninder S/o. Narsaiah My Spouse Name Mule VijayaLaxmi (Old Name) H.No. 4-131/1, Satrajupally Vemulawada Mandal Rajanna Sircilla Dist. My Spouse Name was Changed to MULE LAXMINARASAMMA (New Name)
NTK-337452

WANTED SALESMEN

★ Shifa Herbal Oil's లో పని చేయుటకు 10th Pass అయి Telugu, Hindi, English, వచ్చిన వారు కావలెను. 10000+Bonus+,20L Insurance+ Company Vehicle. Sircilla.Cell: 8247082435
NTK-337453

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పరిహారం చెల్లించాకే భూములిస్తాం

ముత్తారం, డిసెంబర్ 17: జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న తమకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాకే భూములు ఇస్తామంటూ రైతులు అధికారులను అడ్డుకున్నారు. మైదంబండ శివారులో తహసీల్దార్ సుమన్ తన సిబ్బందితో జాతీయ రహదారి కోసం స్వాధీనం చేసుకున్న భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు మంగళవారం ఎక్స్‌కవేటర్లతో చేరుకున్నారు. గమనించిన లక్కారం, ఖాజీపల్లి, సర్వారం, మైదంబండ, పోతారం, కేశనపల్లి, ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ గ్రామాల రైతులు అధికారులను అడ్డుకున్నారు. భూ సర్వే చేసి ఏళ్లు గడు స్తున్నా పరిహారం మాత్రం అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. తహసీల్దార్ ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి పరిహారం చెల్లించాకే పనులు చేస్తామని వెనుదిరిగారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్17: మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కరించాలని పీఎంటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం భోజన విరామ సమ యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పీఎంటీఏ జిల్లా అధ్యక్షుడు ఆకుల రమేశ్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, శ్రీధర్‌బాబు, సంధ్య, శ్రీని వాస్, భాగ్య, లక్ష్మీ, స్నేహలత, అనిల్, రాధాకృష్ణ, విజయ్, అనిత ఉన్నారు

జీతాల కోసం ఎదురుచూపులు

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్17: మల్యాల మోడల్ స్కూల్ లోని వంట నిర్వాహకులకు నాలుగు నెలలుగా జీతాలందక ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రభుత్వం జీతాలు పెంచుతున్నట్లు ప్రక టించినా, నాలుగు నెలలుగా ఇవ్వడం లేదని కార్మికులు దర్శనాల పోచమ్మ, ఇనుగాల సరిత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోడల్ స్కూల్ ప్రారంభ సమయం నుండి ఇంత వరకు గ్యాస్ లేక కట్టెల పొయ్యిమీదనే వంట చేస్తు న్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ అధికారులు చెపుతున్నారు, కానీ మా వేతనాలు ఇవ్వనిదే వంట ఎలా చేసే దంటూ వాపోయారు. అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఆశ కార్యకర్తలకు రూ. 18వేలు ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్17: రాష్ట్రంలోని ఆశ కార్యకర్తలకు వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే రూ. 18 వేలు జీతం నిర్ణయించి ప్రకటన చేయాలని తెలం గాణ ఆశ కార్యకర్తల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తల సమస్యలు తీర్చాలని కోరుతూ చేపట్టిన బస్సు జాత మంగళవారం పెద్దపల్లికి చేరుకుంది. ప్రభుత్వ ఐటీఐ మైదానం నుంచి అమ రుల స్తూపం వరకు ర్యాలీ తీశారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవా ధ్యక్షురాలు గడ్డం జ్యోతి, జిల్లా అధ్యక్షురాలు శారద, రజిత, నాయకులు ముత్యంరావు, భిక్షపతి, సీపెల్లి రవీందర్, జ్యోతి, స్వప్న, శివలీల, వనజ, అశోక్, ప్రశాంత్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ పవర్ ప్లాంట్ సందర్శన

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 17: పాలకుర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం మంచి ర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి పవర్ ప్లాంటుకు విహార యాత్రకు వెళ్లి ప్లాంటులోని విద్యుదుత్పత్తికి చెందిన పరికరాలను సందర్శించారు. విద్యుదుత్పత్తి నమోదుపై విద్యార్థులకు ప్లాంటు అధికారులు అవగాహన కల్పించారు.

విజయవంతం చేయండి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్17: రాష్ట్రంలోని మాదిగలు, అనుబంధ కులాలు కలిసి లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల కవాతు మహా ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకుడు రామంచ భరత్, ఎమ్మార్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి కోరా రు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. ఈ నెల 27 నుం చి జనవరి 27 వరకు నిర్వహించే లక్ష డప్పులు- వెయ్యి గొంతుకల కవాతు మహాప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పూసల శాఖ-21316, సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా-505 185.

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూసల శాఖ-21316, సుల్తానాబాద్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు **09-10-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **09-10-2024** నాటికి **రూ. 23,53,364/- (ఇరవై మూడు లక్షల యాభై మూడు వేల మూడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత: శ్రీ బిగిలి సతీష్, తండ్రి: ఎల్లయ్య, ఇం.నెం. 2-209/2, జవహర్ నగర్, సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా-505 185. **సెల్ నెం: 9949842591, 9014913797, A/c. No. 41223301986.**

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **12-12-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **12-12-2024** నాటికి **రూ. 23,66,239/- (ఇరవై మూడు లక్షల అరవై ఆరు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను** కలిపి ఆతరువాత ఏవేని చెల్లింపులు తగ్గించి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూసల శాఖ-21316, సుల్తానాబాద్** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1002/2022, తేది: 26-07-2022 ప్రకారం, **శ్రీ బిజిలి సతీష్, తండ్రి: ఎల్లయ్యకు** చెందిన సుల్తానాబాద్ రెవెన్యూ గ్రామం, సుల్తానాబాద్ మండలం, సుల్తానాబాద్ గ్రామ పంచాయతీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ వద్ద గల, 242.00 చ.గజాలు లేదా 203.28 చ.మీటర్లు విస్తీర్ణం గల, సర్వే నెం. 950/ఎ లో డోర్ నెం. 2-209/2 కలిగిన ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు ఆస్తి యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** బురుగు విజయ, ఇం.నెం. 2-209/2/ఎ, **పడమర:** ఎం.చంద్రయ్య ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** పబ్లిక్ వే, **దక్షిణం:** సార్ల సమ్మక్క యొక్క ఇం.నెం. 2-212/సి.

ప్రదేశం: రామగుండం — **అధీకృత అధికారి,**
తేది: 12-12-2024 — **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

మంథని ఎంసీహెచ్‌లో

ప్రసూతి సేవలు బంద్?

- పదిహేను రోజులుగా నిలిచిపోయిన వైద్య సేవలు
- ఇటీవలే గైనకాలజిస్ట్ ట్రాన్స్‌ఫర్..
- మరొకరిని నియమించని వైనం
- డెలివరీ, ఎమర్జెన్సీ చెకప్‌ల కోసం గోదావరిఖని, పెద్దపల్లి దవాఖానలకు రెఫర్
- ఇబ్బందుల్లో గర్భిణులు, బాలింతలు

మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా బెడ్లు

మంథని, డిసెంబర్ 17: మంథని మాతా శిశు సంరక్షణ కేంద్రం గాడి తప్పింది. అధికారుల నిర్లక్ష్యం.. పట్టింపులేమితో ప్రసూతి సేవల ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల గైనకాలజిస్టు ట్రాన్స్‌ఫర్ కాగా, ఆమె స్థానాన్ని భర్తీ చేయకపోవడంతో 15 రోజులుగా ప్రసూతి సేవలు అందడం లేదు. ఫలితంగా డెలి వరీ, ఎమర్జెన్సీ చెకప్‌ల కోసం గోదావరిఖని, పెద్దపల్లి దవాఖా నలకు రెఫర్ చేయాల్సిన దుస్థితి దాపురించింది. వివరాల్లోకి వెళితే.. ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మల్హర్, కాటారం తో పాటు ఇతర మండలాల గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల రోగాల నిర్ధారణ, వైద్య సేవలకు మంథని మాతాశిశు సెంటరే దిక్కు. 50పడకల సామర్థ్యంతో గత బీఆర్ఎస్ ప్రభు త్వంలో ఏర్పాటైన దవాఖాన మొన్నటిదాకా విశేష సేవలందిం చింది. అయితే ఇటీవల గైనకాలజిస్ట్ ప్రవంతి బదిలీకాగా, ప్రభుత్వం ఆమె స్థానంలో మరెవరినీ నియమించలేదు. కనీసం డిప్యూటేషన్‌కు కూడా కేటాయించలేదు. ఫలితంగా పదిహేను రోజులుగా సేవలు నిలిచిపోయి, అన్నీ ఖాళీ పడకలే దర్శనమి స్తున్నాయి. డెలివరీలు, ఎమర్జెన్సీ చెకప్‌ల కోసం దవాఖానకు వచ్చే గర్భిణులు, బాలింతలను వైద్యశాల సిబ్బంది, గోదావరి ఖని, పెద్దపల్లి దవాఖానలకు రెఫర్ చేస్తుండడంతో వారు తిప్పలు పడుతున్నారు. అంత దూరం ఎలా వెళ్లేదంటూ..? ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికా రులు స్పందించి గైనకాలజిస్ట్ నియామకాన్ని చేపట్టాలని, లేదా డిప్యూటేషన్‌పై మరో డాక్టర్‌ను ఇవ్వాలని వారు కోరుతున్నారు.

గోదావరిఖనికి వెళ్లాలంటే ఇబ్బందే..

నేను ప్రతినెలా మంథని ఎంసీహెచ్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నా. ఇటీ వల గైనకాలజిస్ట్ బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి వైద్యసేవలందడం లేదు. నాకు ఈ నెల 28న డెలివరీ డేట్ ఇచ్చిన్రు. మా ఆశ కార్యకర్త నాకు గోదావరిఖని దవాఖానలో డెలివరీ చేస్తారని చెప్పింది. మా ఊరు గాజు లపల్లి. మంథనికి దగ్గరగా ఉంటుంది. ఇక్కడ డెలివరీ అయితే బాగుండు అనుకున్న. కానీ ఇప్పుడు గోదావరిఖని అంటు న్నరు. అక్కడికి వెళ్లాలంటే భయమైతుంది. అధికారులు స్పందించి మంథనిలో గైనకాలజిస్టును నియమించాలి.

-కోడి వాణి, గాజులపల్లి (మంథని)

అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలి

పెద్దపల్లి, డిసెంబర్17: అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని, టీచర్లు కచ్చి తంగా సమయ పాలన పాటించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పని తీరుపై కలెక్టరేట్‌లో మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అంగన్ వాడీ కేంద్రాల పనితీరు, అందు తున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనీమియా నివారణ వివరాలను సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్ల లకు యూనిఫామ్ ఎక్కడా కనపడలేదని, అంగన్ వాడీ టీచర్లు సమయపాలన పాటించడం లేదన్నారు. ప్రీ స్కూల్‌లో పిల్లల హాజరు తగ్గకుండా చూసుకోవాలన్నారు. అనంతరం రంగం పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న సఖీ కేంద్రం భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి , జనవరి ఒకటో తేదీలోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ రెసిడెన్షి యల్ హాస్టల్‌ను కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. సమావేశంలో ఈఈ పంచా యతీ రాజ్ గిరిష్ బాబు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి

ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులు సమయపాలన పాటించా లని, కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ పని తీరు పై ప్రోగ్రాం అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులతో కలె క్టర్ సమావేశమయ్యారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, 102 వాహనాల ద్వారా గర్భిణుల చెక్ అప్ వంటి అంశాలను సమీక్షించుకోవా లని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులు, అధికారులు, పాల్గొన్నారు.

పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలి

ప్రజలకు మరింత చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచిం చారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై కలెక్టరేట్‌లో మంగళ వారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పెద్ద పల్లి జిల్లా దవాఖానలో అందిస్తున్న సేవలను ప్రజలు వినియో గించేలా చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్ 30 వరకు జరిగిన ప్రసూతి వివరాలను ఈనెల 31 లోగా అప్‌లోడ్ పూర్తి చేయా లని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు

కారోబార్ల ముందస్తు అరెస్టు

కమాన్‌పూర్, డిసెంబర్ 17 : చలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా కమాన్ పూర్ మండల కారోబార్లను అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, ఎస్ఐతో మాట్లాడి వారిని విడిపించినట్లు ఎంపీవో తెలిపారు. బర్ల భూమయ్య, బీమా రాజు, రమేశ్, సాకేత్, విజేందర్, శంకరయ్య అరెస్టు అయ్యారు.

19న వెల్ బేబీ షో

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 17:సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 19న ఆర్జీ-2 ఏరి యాలో వెల్‌బేబీ షో నిర్వహించనున్నట్లు ఆర్జీ-2 అధికార ప్రతినిధి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెక్టార్ -3 డిస్పెన్సరీలో నిర్వహించనున్న ఈ పోటీల్లో పాల్గొనే పిల్లల పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలను తల్లిదండ్రులు వెంట తీసు కుని రావాలని కోరారు.

మారుపేర్ల బాధితుల పరామర్శ

గోదావరిఖని, డిసెంబర్ 17: సింగరేణిలో మారుపేర్ల బాధి తులు సింగరేణి సీఎండీకి విన్నవించేందుకు సోమవారం బయలుదేరగా రాత్రి గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు ఎంఏ గౌస్ మంగళ వారం పోలీస్‌స్టేషన్‌లో బాధితులను పరామర్శించారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీ మేరకు మారుపేర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

గుట్టుగా.. గంజాయి మొక్కల పెంపకం

- పోలీసులకు చిక్కిన వైనం..

ముత్తారం, డిసెంబర్ 17: ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడ్డెర కాలనీలో రేపాల గట్టయ్య తన ఇంటి ఆవరణలో దాదాపు 23 గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం ఎస్ ఐ గోపతి నరేష్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఇంటి ఆవర ణను పరిశీలించగా గంజాయి మొక్కలు కనిపించడంతో ఏవో అనూష, అటవీ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి నరేశ్ ల సమక్షంలో పంచనామా చేశారు. మొక్కలను స్వాధీ నం చేసుకొని గట్టయ్యను అదుపులోకి తీసుకున్నారు. విచా రణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

మహిళ నిరసన

ముత్తారం, డిసెంబర్ 17: తన భర్త తనకు తెలియకుండా తమ భూమిని వేరే వారికి పట్టా చేశాడంటూ ఓ మహిళ తహ శీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిది. వివరాలిలా ఉన్నాయ.ఇ ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కోండ్ల చంద్రక ళకు భర్త రవి ఉన్నాడు. తనకు విడాకులు ఇవ్వకుండా మరో మహిళతో సంబంధం పెట్టుకొని ఆమెతోనే ఉంటున్నాడని చంద్రకళ ఆరోపించింది. తన భర్త పేరు మీదున్న భూమిని తనకు తెలియకుండా వేరే వారికి పట్టా కాకుండా చూడాలని గతంలో తహశీల్దార్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపింది. ఆ వ్యవసాయ భూమిని ఇతరులకు అమ్మొడని తెలిపింది. తమ భూమి తమకు తెలియకుండా అమ్మకూడదని ఫిర్యాదు చేసినప్పటికీ తహశీల్దార్ వేరే వాళ్లకు ఎలా పట్టాచేశారని ప్రశ్నించారు. ఆ భూమి ఇతరులకు అమ్మ డంతో తమకు బ్రతకడానికి ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఇతరులకు చేసిన పట్టాను రద్దు చేయాలని ఆమె కోరింది.

వాలీబాల్ పోటీలకు ఎంపిక

ధర్మారం, డిసెంబర్ 17 : నంది మేడారం గ్రామానికి చెం దిన గుర్రాల ఆకాష్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 18 నుంచి 22 వరకు కేరళ లోని తిరువనంతపురంలో జరిగే పోటీల్లో పాల్గొనున్నాడు.

అయోధ్యకు ఎన్టీపీసీ నివాసి పాదయాత్ర

జ్యోతినగర్, డిసెంబర్ 17: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య శ్రీరాముని మందిరానికి ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన బీఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ బీసీ సెల్ అధికార ప్రతి నిధి, తెలంగాణ ఉద్యమకారుడు ఓల్లాల మల్లేశం మంగళ వారం అయోధ్య పాదయాత్రకు బయలుదేరారు. హైదరాబాద్ మోహిదీపట్నంలోని సీతారామాలయం చిలుకూరి శివాలయం నుంచి ఆలయ ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారామ్ మహారాజ్ ఆధ్వర్యంలో దీక్షా పరుల పాదయాత్రలో ఓల్లాల మల్లేశం అయోధ్యకు తరలివెళ్లారు. అయోధ్యలోని శ్రీరాముని మంది రంకు 1,420 కిలోమీటర్ల పాదయాత్రకు వెళ్లిన ఓల్లాల మల్లే శంను స్థానిక ఎన్టీపీసీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తోటి స్నేహితులు అభినందించారు.

పెద్ద కొండ చిలువ పట్టివేత

కమాన్‌పూర్, డిసెంబర్ 17 : కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం అతి పెద్ద కొండచిలువను పట్టుకున్నారు. కమా న్‌పూర్ క్రాస్ రోడ్ వద్ద కామెర నర్సయ్య ఇంటి వద్ద కొండచి లువ ఉండగా, కల్వచర్లకు చెందిన పాములను పట్టే ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు కారెంగుల శ్రీనివాస్‌కు సమా చారం ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద చెట్లలో ఉన్న కొండచిలువను పట్టుకొని సంచిలో వేశాడు. అనంతరం రామగిరి ఖిల్లా ప్రాంతంలో వదిలివేయనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. సుమారు 15 ఫీట్ల పొడవు 15 కిలోల బరువు గల కొండచిలువను చూసేందుకు ప్రజలు పెద్ద సం ఖ్యలో గుమిగూడారు. ఇక్కడ ఇంత పెద్ద కొండ చిలువ కనిపిం చడం ఇది మొదటిసారి అని ప్రజలు పేర్కొంటున్నారు.

నెమలి అప్పగింత

జూలపల్లి, డిసెంబర్ 17 : కుమ్మరికుంట గ్రామస్తులు పొన్నం వెంకటేష్, ఎర్రం జగన్ నెమలిని బొంపెల్లి బీట్ అటవీ శాఖ అధికారులకు మంగళవారం అప్పగించారు. చారల గుట్ట లోని ఇరుకురాళ్ల ఒర్రె వద్ద సొమ్మసిల్లి పడిపోయిన నెమలిని గమనించి ప్రాణాలు కాపాడారు. వెంటనే అటవీ శాఖ అధికా రులకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో నెమలికి వైద్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులను అభినందించారు. ఇక్కడ బీట్ ఆఫీసర్ రామ్మూర్తి, వాచర్ సంగెం వేణుగోపాల్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జ్యోతినగర్, డిసెంబర్ 17: ఎన్టీపీసీలోని రెండోడివిజన్ సిక్కువాడకు చెందిన నిరుపేద గొర్ల విజయకు మంగళవారం వీహెచ్ఆర్ ఫౌండేషన్ నేత వ్యాల హరీశ్‌రెడ్డి స్థానిక డివిజన్ కార్పొరేటర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 10వేలు సాయం అందజేశారు. ఇటీవల బాధితురాలు కాలిపోవడంతో స్పందించిన వీహెచ్ఆర్ ఫౌండేషన్ నగదు పంపిణీతో పాటు బియ్యం, నిత్యావసర సరుకులు, ఇంటి సామాగ్రిని అందజేశారు. ఇక్కడ కవితారెడ్డి, సౌజన్య, వసంత, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యురాలు రాము ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మంథని, డిసెంబరు 17: సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీలకు పెద్దపల్లి జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలను స్థానిక ఫ్రెండ్స్ క్లబ్‌లో నిర్వహించినట్లు ఎసీఎఫ్ జిల్లా కార్యదర్శి, సీఎం కప్ జిల్లా కమిటీ సభ్యుడు కొమురోజు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. అండర్-19 బాలుర, బాలికల విభాగాల్లో బాలురు మణికంఠ, సిద్ధార్థ, చిరంజీవచారి, వరుణ్‌సందేశ్, బాలికలు సీహెచ్. నమిత, ఎం. విద్యశ్రీ, టి. హాసిన్, డి. అక్షరలు రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి ఎంపికయ్యారన్నారు. వీరంతా జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో సెలక్టర్లుగా పీడీలు విజయ్‌కుమార్, ఎండీ. జావీద్, సమ్మయ్య, ఎండీ ఖాజాబీలు పాల్గొన్నారు.

జీవో 22 అమలు చేయాలి

గోదావరిఖని, డిసెంబర్ 17: రామగుండం మండలంలోని సింగరేణి, ఎన్టీపీసీ, కేశోరాం సిమెంట్ పరిశ్రమల్లో జీవో 22 అమలు చేయాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావే శాల్లో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలపై ప్రసంగించారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు తగిన వేతనం ఇవ్వడం లేదని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి జీవో 22 ఇవ్వడంపై ఎమ్మెల్యే కార్మికుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ కార్మికు లకు సంబంధించి వేతనాలపై నిర్ణయం తీసుకోవాలని అసెం బ్లీలో చర్చించారు.

సరస్వతీమాత విగ్రహావిష్కరణ

పూజల్లో పాల్గొన్న రఘువీర్‌సింగ్

జూలపల్లి, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం శ్రీ సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య తన 73వ పుట్టిన రోజు సందర్భంగా దాదాపు రూ. లక్ష ఖర్చు చేసి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడారు. పుట్టిన రోజు సందర్భంగా ఏటా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియా డారు. క్రీడా సామగ్రి కొనుగోలుకు వెంకటయ్య హెచ్ఎం లక్ష్మ ణ్‌కు రూ. 5 వేలు అందశారు., విగ్రహదాతకు పలువురు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ విశ్వప్రసాద్, జూలపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొప్పెనపెల్లి మల్లేశం, విండో సీఈవో గీస సురేశ్, నాయకులు లాల్‌మహ్మద్, మేర్గు రమేశ్, బండి రాజయ్య, పొలగాని సతీశ్, అంకూస్, మేర శ్రీనివాస్, మానుమడ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వినతుల స్వీకరణ

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ కరీంనగర్‌లోని కలెక్టరేట్‌లో బుధవారం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి వినతులు స్వీకరిస్తారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నాగలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో బుధవారం చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్బర్ షెడ్యూల్డ్ కులాల నుంచి దర ఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 17: జిల్లాలోని పెన్షనర్ల సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సీవీ జీవన్‌రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రాజు మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లాలోని పలువురు పెన్షనర్‌లను సన్మానించారు. కే కరుణాకర్, శ్రీనివాస్, సాజిద్‌అలీ, సంతోష్‌కుమార్, రాజమరాజు, చంద్రమౌళి, నర్సింగరావు, రాజి రెడ్డి, హన్మాండ్లు, ఈర్ల రామన్న, అంజయ్య, సుధాకర్‌రెడ్డి, కొక్కీస దేవేందర్‌గౌడ్, జిల్లాలోని పెన్షనర్లు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల అరెస్ట్ సరికాదు

సుల్తానాబాద్, డిసెంబర్ 17: తమ డిమాండ్లను పరిష్కరిం చాలని వెళ్తున్న ఏఎన్ఎంలను మంగళవారం సుల్తానాబాద్ పోలీ సులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఏఎన్ఎంల అరెస్టులను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి సునీల్ ఖండించారు. ఏఎన్ఎంల అరెస్టు సరికాదని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో స్వరూపారాణి, శారద, రజిత, రమాదేవి, రాజేశ్వరి, భూలక్ష్మీ, వీణ, పద్మాంజలి తదితరులున్నారు.

ఉపాధి పేరుతో మోసగించిన ఒకరి అరెస్ట్

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 17: నిరుద్యోగ యువతీ, యువకులను ఉపాధి పేరుతో మోసగిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మంగళవారం కోర్టులో హాజరు పరిచినట్లు టౌన్ సీఐ ప్రసాద్ రావు పేర్కొన్నారు. రాజీవనగర్ లంబాడి తండాకు చెందిన రాజేశ్ నాయక్ కేంద్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన పీఎంఎఫ్ఎంఈ పథకంపేరున అన్నపూర్ణ అల్లూర్ ఫుడ్స్ కంపెనీలో ఉద్యోగ ఉపాధి కల్పిస్తానని కొంత కాలంగా నిరుద్యోగ యువతీయువకులను మభ్యపెడుతున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ మోసపూరిత మాటలు చెప్పే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో అర్ధాకలితో విద్యార్థులు

ముత్తారం, డిసెంబర్ 17: దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యా ర్థులకు గత శుక్రవారం నుంచి మధ్యాహ్న భోజనం పెట్టకపోవ డంతో విద్యార్థులు ఆర్థాకలితో అలమటిస్తున్నారు. కొంత మంది విద్యార్థులు ఇంటి నుండే భోజనం తెచ్చుకుని కడుపు నింపుకుం టున్నారు. కొందరు విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడుతు న్నారు. ఆరు నెలలుగా తమకు బిల్లులు చెల్లించడం లేదని మ ధ్యాహ్న భోనిర్వాహకులు తెలిపారు. లక్షల రూపాయలు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెట్టిన బిల్లులు చెల్లించడం లేదన్నారు. వంట నిర్వాహకులను చూసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు.

ఆవిర్భావ దినోత్సవంపై సమీక్ష

గోదావరిఖని, డిసెంబర్ 17: సింగరేణి ఆవిర్భావ దినోత్స వంను పురస్కరించుకొని చేపట్టనున్న వేడుకలపై మంగళవారం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో పట్టణంలోని వివిధ పాఠశాలల యాజ మాన్యంతో పాటు డ్యాన్స్ మాస్టర్లు, సేవా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ పలు సాంస్కృతిక కార్యక్రమాలపై సమీక్ష చేశారు. ఇక్కడ డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, సేవా కోఆర్డినేటర్ హన్మంతరావు, సేవా సెక్రటరీ శిరీష, సంయుక్త కార్యదర్శి బీనసింగ్, మేడి తిరుపతి, సభ్యులు, డ్యాన్స్ మాస్టర్స్, పాఠశాలల కరస్పాండెంట్స్ ఉన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

కోల్‌సిటీ, డిసెంబర్ 17: రామగుండం కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతికి కేంద్రంగా మారిందని, నగరంలో అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ఈ మేకు మంగళవారం స్థానిక భాస్కరరావు భవన్‌లో నిర్వహించిన ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఆమ్యామ్యాలకు ఆశపడి అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.